# అధికారుల నిర్లక్ష్యమే అగ్ని ప్రమాదానికి కారణం

- స్వప్నలోక్ కాంప్లెక్స్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ముద్ర, తెలంగాణ బ్యూరో:** సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న ఆరుగురు యువతీ, యువకులు అగ్నికి ఆహుతి కావడం అందరినీ కలిచి వేసింది. అధికారుల నిర్లక్ష్యమే అగ్ని ప్రమాదానికి కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రమాదం జరిగిన స్వప్నలోక్ కాంప్లెక్స్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి అనంతరం మీడియాతో మాట్లాడుతూ అధికారుల తీరుపై మండిపడ్డారు. 'రాష్ట్రంలో జరుగుతోన్న ప్రమాదాల్లో పేదలు, అమాయకుల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రమాదాలు సంభవిస్తున్నప్పటికీ, కారకులైన వారిపై జీహెచ్ఎంసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రమాదం జరిగినప్పుడు చర్యలు తీసుకుంటామంటున్నారు.. ఆ తర్వాత మర్చిపోతున్నారని మండిపడ్డారు. ప్రమాదాల నివారణకు అవసరమైన సామగ్రి కూడా అందుబాటులో ఉండట్లేదు.' అని కిషన్ రెడ్డి విమర్శించారు. ఆదాయం కోసం అక్రమ భవనాలను క్రమబద్ధీకరిస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఇదిలా ఉంటే అగ్ని ప్రమాదం వల్ల దెబ్బతిన్న స్వప్నలోక్ కాంప్లెక్స్ 38ఏళ్ల నాటి నిర్మాణం కావడంతో డ్యామేజ్ జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. గత మూడు రోజులుగా భవన పటిష్ఠతను జేఎన్టీయూ బృందం పరిశీలించింది. దీనిపై నాలుగైదు రోజుల్లో పూర్తి నివేదికను ప్రభుత్వానికి ఇచ్చే అవకాశం ఉంది.

# State govt encouraging illegal constructions for revenue: Kishan

## Demands action against those responsible for fire accidents



HYDERABAD

UNION Tourism and Culture Minister G Kishan Reddy on Sunday alleged that the Telangana government is not taking action against owners of buildings whose negligence is leading to a series of fire accidents. He visited Swapnalok Complex in Secunderabad, where a huge fire on Thursday night claimed six lives. The minister spoke to officials and enquired about the cause of the fire. The Secunderabad MP told media persons alleged that the State government is encouraging illegal constructions so that it can earn more revenue.

The Union minister termed the fire accident in the building unfortunate. He said that though poor and innocents were losing lives in fire accidents, the Greater Hyderabad Municipal Corporation (GHMC) and State government are not taking action against those responsible for the accidents. "Whenever a fire accident takes place, they say we will take action but later forget it," said Kishan Reddy.

He said negligence by the owners of buildings was resulting in tragedies. Many commercial establishments lack fire safety equipment or not complying with fire safety guidelines. Kishan Reddy asked all enterprises to do regular inspections of fire safety compliances and audits and rectify any defects to avoid accidents. Six youths including four women were killed and few others injured in a huge fire that broke out at Swapnalok Complex on Thursday night. This was the second major fire accident in Secunderabad, the twin city of Hyderabad, in less than two months. Three persons were killed in a huge fire at a multi-storey commercial complex on January 28. The building was completely gutted in the fire and it was later demolished by the authorities as the structure had become weak.

# Damage assessment



Union minister G. Kishan Reddy visited Swapnalok Complex in Secunderabad to inquire about the fire. There, he said that the GHMC failed to take preventive measures as it was only concerned with getting revenue by regularising unauthorised buildings. He said that the families of the victims must be awarded compensation from the disaster management funds. — *DEEPAK DESHPANDE*

# సంఘటన దురదృష్టకరం

- స్వప్నలోక్ కాంప్లెక్స్ సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- బిల్డింగ్ విషయంలో నిపుణుల సూచనలు ప్రభుత్వం అమలు చేయాలి
- పాత అపార్ట్మెంట్ పై పర్యవేక్షణ చేయాలని సీఎస్ కు లేఖ రాస్తా
- జీ. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి



**హైదరాబాద్ (మిణుగురు ప్రతినిధి) :**
ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన స్వప్నలోక్ కాంప్లెక్స్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని ఆయన అన్నారు. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున జరిగిన అగ్ని ప్రమాదాల్లో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లిందని, వరుస ప్రమాదాల వల్ల కాంప్లెక్స్, అపార్ట్మెంట్ వాసులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ప్రతి ప్రమాదంలో అమాయకుల ప్రాణాలు పోతున్నాయని అయన అవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగం కోసం వచ్చిన యువత కలలు మంటల్లో కాలి పోయాయి.

జీహెచ్ఎంసీ, ప్రభుత్వం ప్రమాదాలు జరిగి కుండా తప్ప చర్యలు తీసుకోవాలని లేదు అని అన్నారు.ఈ అంశం పై ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రమాదాల పై లేఖ కూడా రాశానని తెలిపారు..జనావాసాల మధ్య స్క్రాప్ ఉంచకూడదని,పాత అపార్ట్మెంట్ లో ప్రమాద నివారణకు సంబంధించిన మౌలిక సదుపాయాలు లేవని, విద్యుత్ ఘాతం జరిగే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ఫైర్, విద్యుత్ సంస్థలు సమన్వయంతో పని చేయాలి అని మంత్రి అన్నారు.ప్రభుత్వం ఫైర్ సిబ్బందిని, అధునాతన యంత్రాలు,మౌలిక సదుపాయాలను కల్పించాలి.ఆదాయం కోసం అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ ప్రోత్సహిస్తుందన్నారు.ఉద్యోగాల కోసం కంపెనీలు అక్రమ షరతులు పెడితే వాటి పని పడుతామని అన్నారు.

ఎవరికైనా అక్రమ షరతులు పెడితే నా దగ్గరికి రండి.ప్రమాదంపై ప్రధానితో మాట్లాడి ఆర్థిక సహాయం కోరాను.మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ప్రధాని ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన వరుస ప్రమాదాల వల్ల 28వరకు ప్రాణాలు కోల్పోయారు.పాత అపార్ట్మెంట్ పై పర్యవేక్షణ చేయాలని సీఎస్కు లేఖ రాస్తాబిల్డింగ్ విషయంలో నిపుణుల సూచనలను ప్రభుత్వం అమలు చేయాలి అని కిషన్ రెడ్డి సూచించారు.